మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 76 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | గురువారం 13-08-2026 |
|---|---|---|---|---|---|



విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి
తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

వి. లింగమూర్తి
ఎడిటర్ . కర్నూలు జిల్లా
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
సెల్...9000367833
సెల్...8074937223

## పన్నుల పరిపాలనలో ఏపీ సరికొత్త...

# సంస్కరణలు..!!



**ఏఐ టెక్నాలజీపై జీఎస్టీ** | **అధికారుల ప్రశంసలు**

### దేశానికే ఆదర్శంగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉంది

### ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దేశవ్యాప్తంగా అమలు చేయాలి

- ఏఐ ఆధారిత న్యాయ కేసుల నిర్వహణ, దర్యాప్తు విధానాలను పరిశీలించారు
- ఏఐ డ్యాష్‌బోర్డులు, జీఎస్టీ డేటాతో రియల్‌టైమ్ జీఎస్‌డీపీ విశ్లేషణపై అధికారులు అధ్యయనం
- జీఎస్టీ సువిధ కేంద్రాన్ని సందర్శించి పన్ను చెల్లింపుదారులకు అందుతున్న సేవలపై ఆరా
- ఏఐతో పన్నుల ప్రక్రియలు వేగవంతం అవుతాయని వెల్లడి..
- వ్యాపార నిర్వహణ మరింత సులభతరం అవుంతుందని చెప్పుకొచ్చారు
- సిస్టమ్ ఇంటిగ్రేషన్‌పై కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలి
- రాష్ట్రంతో డేటా పంచుకునే విధానంలో కేంద్రప్రభుత్వం సహకరించాలి : సీఎం చంద్రబాబు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పన్నుల శాఖ సంస్కరణలను జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ అధికారులు ప్రశంసించారు. దేశానికే ఆదర్శంగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని వ్యాఖ్యానించారు. ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన నమూనా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ సీనియర్ అధికారులు ఈరోజు (బుధవారం) సమావేశమయ్యారు. ఏపీసీటీడీలో ఏఐ ఆధారిత రిటర్నుల పరిశీలన, ఆడిట్, తనిఖీలను అధికారులు పరిశీలించారు. ఏఐ ఆధారిత న్యాయ కేసుల నిర్వహణ, దర్యాప్తు విధానాలను పరిశీలించారు. ఏఐ డ్యాష్‌బోర్డులు, జీఎస్టీ డేటాతో రియల్‌టైమ్ జీఎస్‌డీపీ విశ్లేషణపై అధికారులు అధ్యయనం చేశారు. జీఎస్టీ సువిధ కేంద్రాన్ని సందర్శించి పన్ను చెల్లింపుదారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఏఐ ఆధారిత సాంకేతిక ఆవిష్కరణల్లో ఏపీ వాణిజ్య పన్నుల

..2వ పేజీలో



### చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ

# సమావేశం..

**పెట్టుబడి ప్రతిపాదనలపై చర్చ**

**అమరావతి:** పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటక, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించి వివిధ పెట్టుబడి ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం ప్రారంభమైంది. 37 ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు బోర్డు ముందుకు వచ్చాయి. వివిధ ప్రతిపాదనలపై 20వ ఎస్ఐపీబీ చర్చిస్తోంది. మంత్రులు కె.అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ సాయిప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

## తెలంగాణలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణకు...

# ఈసీ ఆమోదం..!!

- పోలింగ్ స్టేషన్ల మార్పులు, పేర్ల మార్పులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది
- కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదించింది
- కొన్ని పోలింగ్ స్టేషన్ల తొలగింపు, విలీనానికి అనుమతి ఇచ్చింది
- ఆయా జిల్లాల వారీగా పోలింగ్ స్టేషన్ల మార్పుల జాబితా విడుదల చేసింది
- పోలింగ్ కేంద్రాల ప్రదేశాల మార్పునకు కూడా ఆమోదించింది

**హైదరాబాద్ :** తెలంగాణలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణకు ఈసీ ఆమోదం తెలిపింది. పోలింగ్ స్టేషన్ల మార్పులు, పేర్ల మార్పులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదించింది. కొన్ని పోలింగ్ స్టేషన్ల తొలగింపు, విలీనానికి అనుమతి ఇచ్చింది. ఆయా జిల్లాల వారీగా పోలింగ్ స్టేషన్ల మార్పుల జాబితా విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాల ప్రదేశాల మార్పునకు కూడా ఆమోదించింది. మార్పుల వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ సీఈఓ కార్యాలయం ఈరోజు(బుధవారం) మెమో జారీ చేసింది.

## రాజ్యసభలో 'లుంగీవాలా'

# రగడ..!!

**అవమానించారంటూ ఆగ్రహం**

రాజ్యసభలో దుస్తుల ప్రస్తావన రాజకీయ దుమారానికి దారితీసింది. చర్చ సందర్భంగా తనను 'లుంగీవాలా' అని పిలిచారంటూ సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్, బీజేపీ ఎంపీ సుస్మితా దేవ్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇవ్వడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.







## ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు

# పాటించాలి..!!

- గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలి
- సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశం
- అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం
- మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించాం...
- దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టాం..
- దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఆ గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలి..
- తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

..2వ పేజీలో

**హైదరాబాద్ :** గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (బుధవారం) ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు.

**మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు..** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు



## నిరుద్యోగులకు చేసిన మోసంపై వైకాపాను...

# నిలదీయాలి..!!



- గ్రూప్-1 అక్రమాలు.. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు జరిగిన అన్యాయానికి నిదర్శనం
- అర్హత లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టేందుకు యత్నించారనడానికి ఈ అక్రమాలే ఉదాహరణ
- ఉద్యోగాల పేరుతో వైకాపా నిరుద్యోగులకు ఎంతో ద్రోహం చేసిందని మండిపడ్డారు
- "హైకోర్టుకు సిట్ సమర్పించిన నివేదిక చూస్తే గ్రూప్-1 అక్రమాల గురించి తెలుస్తుంది
- నిరుద్యోగులకు చేసిన మోసంపై వైకాపాను ప్రజలు నిలదీయాలి
- డీఎస్సీపై వచ్చిన విమర్శలను ప్రభుత్వం గట్టిగా తిప్పికొట్టింది..
- ఇకముందు కూడా ఇలాగే కొనసాగాలి : సీఎం చంద్రబాబు

**అమరావతి:** గ్రూప్-1 అక్రమాలు.. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు జరిగిన అన్యాయానికి నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అర్హత లేని వారికీ ఉద్యోగాలు కట్టబెట్టేందుకు యత్నించారనడానికి ఈ అక్రమాలే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. ఉద్యోగాల పేరుతో వైకాపా నిరుద్యోగులకు ఎంతో ద్రోహం చేసిందని మండిపడ్డారు. అమరావతిలో ఎస్ఐపీబీ సమావేశం అనంతరం అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులతో పలు అంశాలపై చర్చించారు. "హైకోర్టుకు సిట్ సమర్పించిన నివేదిక చూస్తే గ్రూప్-1 అక్రమాల గురించి తెలుస్తుంది. ఈ నివేదికను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలి.



ఇంత దారుణంగా జవాబు పత్రాల మూల్యాంకనం ఎప్పుడూ జరగలేదు. నిరుద్యోగులకు చేసిన మోసంపై వైకాపాను ప్రజలు నిలదీయాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకునేందుకు పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీపై కుట్రపూరితంగా విషప్రచారం చేస్తున్నారు. డీఎస్సీపై వచ్చిన విమర్శలను ప్రభుత్వం గట్టిగా తిప్పికొట్టింది. ఇకముందు కూడా ఇలాగే కొనసాగాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

పల్లె సాక్షి



# ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలి

**(మొదటిపేజి తరువాయి)** పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు.



**ఆ గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలి..** ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపో తల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## వామ్మో.. మళ్లీ మొదలైంది..!

**విజృంభిస్తున్న స్వైన్ ఫ్లూ.. ఆ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు!**

దేశ రాజధాని ఢిల్లీలో స్వైన్ ఫ్లూ.. అంటే ఇన్ఫ్లుయెంజా H1N1 కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఢిల్లీలో 1,344 కేసులు నమోదైనట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే కేసుల సంఖ్య గణనీయంగా పెరగడం వైద్య వర్గాలను అప్రమత్తం చేస్తోంది. గత ఏడాది సెప్టెంబర్ నాటికి నమోదైన 229 కేసులతో పోలిస్తే ప్రస్తుత సంఖ్య దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా ఉంది.




**ఎందుకు పెరుగుతున్నాయి H1N1 కేసులు?...** వర్షాకాలంలో వాతావరణంలో తేమ పెరగడం, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు, వైరస్ వ్యాప్తికి అనుకూల పరిస్థితులు ఏర్పడటం వంటి కారణాలు సీజనల్ ఫ్లూ కేసుల పెరుగుదలకు కారణం కావచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఢిల్లీ ఆరోగ్య శాఖ గత వార్షిక నివేదికలో కూడా ఎ1చీ1 ప్రస్తుతం సీజనల్ ఇన్ఫ్లుయెంజా తరహాలో ప్రవర్తిస్తోందని, ఏడాది పొడవునా కేసులు కనిపించవచ్చని పేర్కొంది. ఇదిలా ఉంటే ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని కొన్ని ఆసుపత్రుల్లో ఫ్లూ లక్షణాలతో వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. పిల్లల్లో లక్షణాలు ఎక్కువకాలం కొనసాగడం, కొంతమందికి కోలుకోవడానికి సమయం పట్టడం వంటి పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి.

**H1N1 లక్షణాలు ఏంటి?...** స్వైన్ ఫ్లూ సాధారణంగా అకస్మాత్తుగా వచ్చే జ్వరం, దగ్గు, గొంతునొప్పి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, అలసట, ముక్కు దిబ్బడ వంటి లక్షణాలతో మొదలవుతుంది. ఇవి సాధారణ వైరల్ ఫీవర్ లేదా ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల లక్షణాలతో పోలి ఉండటంతో కేవలం లక్షణాలను చూసి ఎ1చీ1 అని నిర్ధారించుకోవడం సాధ్యం కాదు. ముఖ్యంగా జ్వరం, దగ్గు తగ్గకుండా కొనసాగితే స్వయంగా మందులు వేసుకోవడం కంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఎ1చీ1 వైరల్ ఇన్ఫెక్షన్ కావడంతో యాంటీబయాటిక్స్ సాధారణంగా వైరస్‌పై పనిచేయవు. అవసరమైన సందర్భాల్లో వైద్యులు ఓసెల్టామివిర్ వంటి యాంటీవైరల్ మందులను సూచించవచ్చు.

**ఎవరికి ఎక్కువ ప్రమాదం?...** ఆరోగ్యంగా ఉన్న చాలామంది స్వైన్ ఫ్లూ నుంచి సరైన విశ్రాంతి, ద్రవాలు, వైద్యుల సూచనలతో కోలుకుంటారు. అయితే చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, అలాగే మధుమేహం, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు లేదా ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారిలో తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ వర్గాలకు చెందిన వ్యక్తుల్లో ఫ్లూ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవడం కీలకం.

**ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం...** సాధారణ ఫ్లూ లక్షణాలతో పోలిస్తే పరిస్థితి తీవ్రంగా మారుతున్నట్లు అనిపిస్తే ప్రత్యేక జాగ్రత్త అవసరం. జ్వరం తగ్గకుండా కొనసాగడం లేదా మరింత పెరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో అసౌకర్యం, ఆక్సిజన్ స్థాయిలు పడిపోవడం, తీవ్రమైన బలహీనత, అసాధారణ నిద్రమత్తు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ప్రత్యేకంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, ముందుగా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిలో పరిస్థితి వేగంగా దిగజారే అవకాశం ఉన్నందున నిర్లక్ష్యం చేయకూడదు.

**నివారణే ప్రధాన ఆయుధం...** H1N1 వ్యాప్తిని తగ్గించేందుకు చేతులను సబ్బుతో తరచుగా శుభ్రం చేసుకోవడం, దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు నోరు, ముక్కును కప్పుకోవడం, అనారోగ్యంతో ఉన్న వ్యక్తులకు సాధ్యమైనంత దూరంగా ఉండటం, రద్దీ ప్రదేశాల్లో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఫ్లూ వ్యాక్సిన్ కూడా ప్రమాదం ఉన్న వ్యక్తులకు ఉపయోగపడే నివారణ చర్యగా వైద్యుల సలహాతో పరిగణించవచ్చు. మొత్తంగా ఢిల్లీలో H1N1 కేసుల పెరుగుదల ప్రజలు భయపడాల్సిన పరిస్థితి కంటే అప్రమత్తంగా ఉండాల్సిన సంకేతంగా చూడాలి. ప్రతి జ్వరం స్వైన్ ఫ్లూ కాదు.. అదే సమయంలో తీవ్రమైన లక్షణాలను సాధారణ జ్వరంగా తీసుకోవడం కూడా ప్రమాదకరం. లక్షణాలను గుర్తించడం, అవసరమైతే పరీక్షలు చేయించుకోవడం, సకాలంలో వైద్య చికిత్స పొందడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించే అవకాశం ఉంటుంది.

## షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై
# తెలంగాణ హైకోర్టు స్టే

**తెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరి..**




తెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరి విచారణ వరకు ఎలాంటి చెల్లింపులు ఈ పథకాల కింద చేయవద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మళ్లీ విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది హైకోర్టు. ఉచిత పథకాల అమలుపై న్యాయవాది విజయ గోపాల్ వేసిన పిటిషన్ హై కోర్టు లో పిటిషన్ వేయడంతో ఈ విచారణ నిర్వహించింది హైకోర్టు. అయితే న్యాయవాది విజయ్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గతంలో హైకోర్టు విచారణ చేపట్టింది. చట్టసభల్లో తీర్మానం చేయకుండా అందుబాటులోకి తెచ్చిన పథకాలు చెల్లవని విజయ్ గోపాల్ కోర్టులో వాదించారు. గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేయగా, నాలుగు వారాలైనా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని విజయ్ గోపాల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో స్టే విధించిన ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

**రంగనాథ్‌కు నోటీసులు:** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ధిక్కరణ నోటీసులు జారీ చేయాలని రిజిస్ట్రీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే మేడ్చల్ హౌజింగ్ సొసైటీ లేఔట్‌లో కూల్చివేతలపై విచారణ నిర్వహించింది. హైడ్రా చర్యలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు పరిధిలోని అంశాలపై జోక్యం తగదని హైకోర్టు సూచించింది. కూల్చివేతతలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ కూల్చివేతలపై కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రాకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

## పన్నుల పరిపాలనలో ఏపీ
# సరికొత్త సంస్కరణలు..

**(మొదటిపేజి తరువాయి)** శాఖ పనితీరుపై అధికారులు ప్రశంసల వర్షం కురిపించారు. కేంద్రప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరించిన నమూనాగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని కొనియాడారు. ఏఐతో పన్నుల ప్రక్రియలు వేగవంతం అవుతాయని వెల్లడించారు. వ్యాపార నిర్వహణ మరింత సులభతరం అవుంతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఆదాయం పెంపుతో పాటు దేశ ఆదాయాల పెరుగుదలకు ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దోహదం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఏఐ పన్నుల పరిపాలన విస్తరణకు జీఎస్‌టీఎన్ డేటా, సిస్టమ్ ఇంటిగ్రేషన్‌పై కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంతో డేటా పంచుకునే విధానంలో కేంద్రప్రభుత్వం సహకరించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# రాజ్యసభలో 'లుంగీవాలా' రగడ..

## అవమానించారంటూ ఆగ్రహం

**రాజ్యసభలో దుస్తుల ప్రస్తావన రాజకీయ దుమారానికి దారితీసింది. చర్చ సందర్భంగా తనను 'లుంగీవాలా' అని పిలిచారంటూ సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్, బీజేపీ ఎంపీ సుస్మితా దేవ్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇవ్వడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.**

**ఢిల్లీ** : రాజ్యసభలో దుస్తుల ప్రస్తావన తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. చర్చ సందర్భంగా తనను 'లుంగీవాలా' అని పిలిచారంటూ సీపీఎం (CPM) ఎంపీ జాన్ బ్రిట్టాస్, బీజేపీ ఎంపీ సుస్మితా దేవ్‌పై సభా హక్కుల ఉల్లం ఘన నోటీసు ఇవ్వడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొం ది. విపక్షాలు దీనిని దక్షిణాది సంస్కృతిపై జరిగిన దాడిగా అభివర్ణించగా, ఆ ఆరోపణలను సుస్మితా దేవ్ ఖండించారు.



**అసలేం జరిగింది?...** సోమవారం సభలో ఇన్‌కమ్ టాక్స్ సవరణ ఆర్డినెన్స్‌పై తీర్మానం ప్రవేశపెడుతున్న సమయంలో తన వెనుక సీటులోకి వచ్చిన సుస్మితా దేవ్, తనను పదే పదే 'లుంగీవాలా' అని పిలిచారని జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు. 'నేను ధోతీ ధరించాను. మలయాళీగా, దక్షిణాది భారతీయుడిగా నేను గర్విస్తున్నాను. ఇలాంటి వ్యాఖ్యలు భారతీయ సంస్కృతిని, ప్రాంతీయ గుర్తింపును హేళన చేయడమే' అని బ్రిట్టాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సుస్మితా దేవ్ వివరణ - ప్రివిలేజ్ నోటీసు...** ఈ ఆరోపణలపై సుస్మితా దేవ్ స్పందిస్తూ తాను 'లుంగీవాలా' అనే పదాన్ని వాడలేదని, ఏ రాష్ట్ర సంస్కృతినీ లేదా దుస్తులను అవమానించలేదని స్పష్టం చేశారు. 'నేను అస్సాంకు చెందిన బెంగాలీని. దేశంలో విభిన్న సంస్కృతులు, దుస్తులు ఉన్నాయనే విషయం నాకు తెలుసు' అని చెప్పారు. సభలో జాన్ బ్రిట్టాస్ అబద్ధాలు చెప్పారని, ఆయనపై కూడా తాను సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.

**విపక్షాల ఖండన.. ప్రభుత్వ స్పందన...** ఈ ఘటనను ఆప్, కాంగ్రెస్, సీపీఐ తదితర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు తీవ్రంగా ఖండించారు. భారత్‌లోని 'భిన్నత్వంలో ఏకత్వం'పై, దక్షిణాది సంస్కృతిపై జరిగిన దాడిగా దీనిని అభివర్ణించారు. పరిస్థితిపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందిస్తూ... ప్రభుత్వం ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలను సమర్థించదని, దాన్ని లుంగీ అనరని, ధోతీ అంటారని పేర్కొన్నారు. ఇద్దరు ఎంపీలను తన ఛాంబర్‌కు ఆహ్వానించి సమస్యను పరిష్కరిస్తానని ప్రతిపాదించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభ గౌరవాన్ని కాపాడాలని కోరారు. చివరగా రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ స్పందిస్తూ... సభ్యులెవరూ ఇతర ప్రాంతాల సంస్కృతులను, భావోద్వేగాలను దెబ్బతీసేలా ప్రవర్తించవద్దని సూచించారు. వివాదాన్ని సామరస్యంగా ముగించేందుకు ఇరుపక్షాల ఎంపీలను తన ఛాంబర్‌కు పిలిపించారు.

# సంపాదకీయం

## 'ఒకప్పుడు 135 కేజీలు.. ఇప్పుడు 89'..

**నితిన్ గడ్కరీ 46 కేజీలు తగ్గడానికి అసలు కారణమిదే!**

కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తన బరువు తగ్గిన విధానం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఒకప్పుడు 135 కిలోల బరువున్న తాను



ఇప్పుడు 89 కిలోలకు చేరుకున్నానని.. ఏకంగా 46 కిలోల బరువు తగ్గినట్లు తెలిపారు. అయితే ఇది ఎలాంటి తక్షణ పరిష్కారం లేదా కఠినమైన డైట్ వల్ల సాధ్యపడలేదని.. తన జీవనశైలిలో క్రమశిక్షణ, ప్రతిరోజూ వ్యాయామం చేయడం ప్రధాన కారణాలని చెప్పారు. ఇటీవల దర్శకురాలు, కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ తన యూట్యూబ్ వ్లాగ్‌లో గడ్కరీని కలిసిన సందర్భంగా ఆయన తన రోజువారీ దినచర్య గురించి వివరించారు. తనకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. రాత్రి ఆలస్యంగా అపాయింట్‌మెంట్లు ఉన్నప్పటికీ ఉదయం 7 గంటలకు నిద్రలేచి సుమారు రెండున్నర గంటల పాటు వ్యాయామం చేస్తానని వెల్లడించారు.

**కరోనా తర్వాత మారిన ఆలోచన...** కరోనా సమయంలో తన సన్నిహిత మిత్రులను కొందరిని కోల్పోయిన తర్వాత ఆరోగ్యం విలువ తనకు మరింత స్పష్టంగా అర్థమైందని గడ్కరీ చెప్పారు. అంతకుముందు తన జీవితం ప్రణాళిక లేకుండా, క్రమశిక్షణ లేకుండా సాగేదని అంగీకరించారు. అయితే కోవిడ్ అనంతరం తన జీవనశైలిని పూర్తిగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత వ్యాయామాన్ని తన జీవితంలో తప్పనిసరి భాగంగా మార్చుకున్నారు. రోజూ రెండు నుంచి రెండున్నర గంటల పాటు వ్యాయామం చేయడంతో పాటు ప్రాణాయామం, స్ట్రెచింగ్, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వంటి వాటిపై దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. ట్రైనర్ మార్గదర్శకత్వంలో ఈ వ్యాయామాలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. నితిన్ గడ్కరీ తన బరువు తగ్గడాన్ని కేవలం రూపంలో వచ్చిన మార్పుగా చూడటం లేదు. ఆరోగ్యమే జీవితంలో అత్యంత ముఖ్యమైన సంపద అని ఆయన చెబుతున్నారు. వృత్తిపరమైన విజయాలు, హోదా, సంపద ఉన్నా ఆరోగ్యం బాగాలేకపోతే వాటిని ఆస్వాదించలేమని ఆయన అభిప్రాయం. తన అనుభవం ద్వారా ఇతరులు కూడా ఆరోగ్యాన్ని వాయిదా వేయకుండా రోజువారీ జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని గడ్కరీ సూచిస్తున్నారు. అయితే సాధారణ వ్యక్తులు కూడా ప్రతిరోజూ రెండున్నర గంటల పాటు వ్యాయామం చేయాల్సిందేనని కాదు. నిపుణుల ప్రకారం ప్రతి ఒక్కరి వయసు, ఆరోగ్య పరిస్థితి, శారీరక సామర్థ్యానికి అనుగుణంగా వ్యాయామాన్ని ఎంచుకోవాలి. ముఖ్యంగా భారీ స్థాయిలో బరువు తగ్గాలనుకునేవారు వైద్యులు లేదా అర్హత కలిగిన నిపుణుల సలహాతో ముందుకు సాగడం మంచిది.

## భారీగా పెరగనున్న
# పెట్రోల్, డీజిల్ ధరలు..

**నిరుపేదల కోసం సెస్ పెంపు.. ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం!**

**ఆ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విలువ ఆధారిత పన్ను సవరణ బిల్లు, 2026ను శాసనసభలో ఆమోదించింది. ఈ సవరించిన చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి గరిష్టంగా రూ. 5 పన్ను విధించే అధికారాన్ని కల్పిస్తుంది. దీనిని వితంతువులు, నిరుపేదల సంక్షేమం కోసం..**

ప్రస్తుతం పెరుగుతున్న పెట్రోల్,డీజిల్ ధరలతో వాహనదారులు సతమతమవుతున్నారు. హిమాచల్ ప్రదేశ్ ప్రాంతంలో మంగళవారం వితంతువులు, నిరుపేదల సంక్షేమం కోసం పెట్రోల్, డీజిల్‌పై సెస్ పన్ను విధించారు. వితంతువులకు, నిరుపేదలకు సహాయపడేందుకు పెట్రోల్, హై-స్పీడ్ డీజిల్‌పై లీటరుకు 60 పైసల సెస్ విధించడానికి హిమాచల్ ప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీని తరువాత ఈ పన్ను ఆగస్టు 11వ తేదీ అర్ధరాత్రి నుండి అమల్లోకి వస్తుందని హిమాచల్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విలువ ఆధారిత పన్ను సవరణ బిల్లు, 2026ను శాసనసభలో ఆమోదించింది. ఈ సవరించిన చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి గరిష్టంగా రూ. 5 పన్ను విధించే అధికారాన్ని కల్పిస్తుంది. దీనిని వితంతువులు, నిరుపేదల సంక్షేమం కోసం సెస్ విధించడానికి ఉపయోగించారు. ఈ పెట్రోల్, డీజిల్‌పై వితంతువుల, అనాథల సెస్ ప్రకటించారు. బీజేపీ సీనియర్ నాయకుడు, హిమాచల్ ప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు జైరామ్ ఠాకూర్ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యను వ్యతిరేకించారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడానికి చర్యలు తీసుకుంటోందని, వితంతువులు, నిరుపేదలపై పన్నులు విధించి ఆదాయం సంపాదించడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పన్నును పునఃపరిశీలించాలని కోరారు. ఒకవైపు ప్రధానమంత్రి పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటుండగా, మరోవైపు హిమాచల్ ప్రభుత్వం ఆ ధరలను మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు.




### రూ.323 కోట్లతో ఉప్పాడ తీరంలో రక్షణ గోడ.. ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం

**అమరావతి:** సముద్ర కోతతో తీవ్రంగా దెబ్బతింటున్న ఉప్పాడ తీర ప్రాంత పరిరక్షణకు కీలక ముందడుగు పడింది. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఈ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణానికి అవసరమైన డిజైన్, డీపీఆర్, సాంకేతిక పర్యవేక్షణ బాధ్యతలను ఐఐటీ మద్రాస్‌కు అప్పగిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో ఒప్పందం కుదిరింది. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో ఒప్పంద పత్రాలపై సంబంధిత అధికారులు సంతకాలు చేశారు. రూ.323 కోట్లతో ఈ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణం కానుంది. ఐఐటీ మద్రాస్ నిపుణుల సాంకేతిక సూచనలు, శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా ఉప్పాడ తీర ప్రాంతానికి అనువైన రక్షణ చర్యలను రూపొందించనున్నారు. తీర కోత తీవ్రత, సముద్ర ప్రవాహాలు, అలల ప్రభావం తదితర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసి, వాటికి అనుగుణంగా తీర రక్షణ నిర్మాణాల డిజైన్‌ను సిద్ధం చేయనున్నారు. ఐఐటీ మద్రాస్‌తో అధికారిక ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ పూర్తికావడంతో నవంబర్ నుంచి పనులను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకార గ్రామాల రక్షణకు ఈ ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా అధికారులు భావిస్తున్నారు.



# ప్రతి రైతు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి

**: దేశం నేత చాణిక్య ప్రతాప్**

**వెదురుకుప్పం ఆగస్టు 12 ( పల్లె సాక్షి ప్రతినిధి):** పీఎం కిసాన్ పథకం నుంచి లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా బయోమెట్రిక్ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని వెదురు కుప్పం మండలంలోని రైతులను తెలుగుదేశం పార్టీ నాయకుడు బట్టే చాణిక్య ప్రతాప్ విజ్ఞప్తి చేశారు వెదురుకుప్పం, పెరుమాళ్లపల్లె, గొడుగుచింత, మారేపల్లి , తార్లబైలు, మొండివెంగనపల్లె, మరియు బ్రాహ్మణపల్లెలి గ్రామాలలోని రైతులకు పి ఎం -కిషాన్ పథకం నుంచి లబ్ధి పొందాలంటే లబ్ధిదారులందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ జు -ఖ్జ పూర్తి చేసుకోవాలి. జు -ఖ్జ పూర్తి చేసిన రైతులకు మాత్రమే పి ఎం -కిషాన్ పథకం కింద ఆర్థిక సహాయం కొనసాగుతుందని ఆయన తెలిపారు జు -ఖ్జ చేయించుకోని రైతుల ఖాతాలకు పథకం నిధులు నిలిచిపోయే అవకాశం ఉంది. అందువల్ల వెంటనే సమీప మీసేవ కేంద్రాల్లో మరియు సి ఎస్ సి కేంద్రాలకు వెళ్లి పిఎం కిసాన్ బయోమెట్రిక్ జు -ఖ్జ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు ఈ సమాచారాన్ని మీ బంధువులు, మిత్ర రైతులకు కూడా తెలియజేయండి. పి ఎం -కిషాన్ నమోదిత రైతులకు జు -ఖ్జ తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

### డీఎస్సీ టీచర్ పోస్టులు లబ్ధిదారులకు మద్దతుగా

# టిడిపి భారీ ర్యాలీ

**వైసిపి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి**

**ప్రజలకు,యువతకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్..**

**గూడూరు,ఆగస్టు12(పల్లె సాక్షి ప్రతినిది)** డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీలో అక్రమాలు జరిగాయని వైసిపి పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా ఎందుకు భర్తీ చేయలేకపోయారని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి నారా లోకేష్ టీచర్ పోస్టులు భర్తీ చేశారని గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్సీ టీచర్ల సంఘీభావ ర్యాలీ నిర్వహించారు టవర్ క్లాక్ సెంటర్ వద్ద మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి డీఎస్సీ టీచర్ ఉద్యోగులు మరియు నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు టీచర్ ఉద్యోగులు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది ఆర్డీవో అరుణకుమారికి వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టీచర్లకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించామని, వైసిపి పార్టీ డిఎస్సి టీచర్ పోస్టుల్లో అక్రమాలు జరిగాయని అసత్య ప్రచారాలు చేస్తూ కోర్టుకు వెళ్లారని కోర్టు కూడా కేసును కొట్టి వేసిందని గుర్తు చేశారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా డీఎస్సీ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని దీనిపై ఉద్యోగాలు పొందిన వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు,కూటమి.ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని దురుద్దేశంతో వైసీపీ పార్టీ అసత్య ఆరోపణలు చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా ఆ పార్టీకి రావని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో నాయకులు ప్రసన్నలక్ష్మి ,శీలం కిరణ్ కుమార్,నెలబల్లి భాస్కర్ రెడ్డి ,బిల్లు చెంచురామయ్య, రహీం ,దువ్వూరు రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,మోహన్, మట్టం శ్రావణి ,గుండాల లీలావతి, అన్ని మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపడమే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

**సి.చంద్రమోహన్**

**(పల్లె సాక్షి )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేతన్నల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, 'నేతన్న నేస్తం' పథకం నిధులను లబ్ధిదారులందరి ఖాతాల్లోకి విజయవం తంగా జమ చేసింది. ఈ సందర్భంగా బుధవారం కలకడ మండలం కోన పంచాయతీ కేంద్రంలో ఘనంగా కృతజ్ఞతా సంబరాలు నిర్వహించారు. రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి సుబ్బాల చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు నాయకులు, కార్మికులు కలిసి జైత్రయాత్రగా వెళ్లి ఘనంగా పాలాభిషేకం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాల వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి శిబ్బాల చంద్రమోహన్, మండల తెదేపా కస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ గుదిటి త్యాగరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి చేనేత కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలనేదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. గతంలో చేనేత రంగానికి సరైన ఆదరణ కరువై కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నేతన్నల కష్టాలను గుర్తించి సకాలంలో లబ్ధిదారులందరికీ నిధులు విడుదల చేసిందని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క చేనేత కార్మికుడి ఖాతాలో నేరుగా నగదు జమ చేయడం ద్వారా ప్రభుత్వం తన నమ్మకాన్ని, నిబద్ధతను నిరూపించుకుందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పీలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న స్థానిక శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో కలకడ మండలంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నాయకులు గుర్తుచేశారు. నియోజకవర్గంలో చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి, మగ్గాల ఆధునీకరణకు, నూలు సబ్సిడీల సరఫరాకు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో నేతన్నల కోసం మరిన్ని ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించబోతోందని, ఈ ఆర్థిక సాయాన్ని కార్మికులు తమ వృత్తి అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోన పంచాయతీ పరిధిలోని స్థానిక చేనేత కార్మికులు, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతును, కృతజ్ఞతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బీజేపీ నేత శ్రీనివాసులు రెడ్డి ,సాదు రామాంజులు, చెంగల శివశంకర్, మడక చౌడప్ప, గుదటి గురుస్వామి, రామకృష్ణ, రెడ్డప్ప ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ జగన్ కర్నూలు పర్యటనను

# వైసీపీ దళిత సంఘాలు వ్యతిరేకించాలి

### కర్నూలు పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ బొగ్గుల నరసన్న

**పెద్దకడబూరు ఆగస్టు 12 (పల్లెసాక్షి )** కర్నూల్ పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నేడు కర్నూలు జిల్లా కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలుకు వస్తున్న నేపథ్యంలో,ఈ పర్యటనను వైసీపీకి చెందిన దళిత సంఘాలు వ్యతిరేకించాలని బుధవారం ఒక ప్రకటనలో బొగ్గుల నరసన్న డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నా ప్రశ్నించే వారు లేరన్న విధంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిస్థితులు ఉండేవని ఆయన విమర్శించారు. ఇటీవల ఆలూరు నియోజకవర్గంలో దళిత కాలనీలో నివసిస్తున్న ప్రజలపై ఎమ్మెల్యే విరుపాక్షి, ఆయన సోదరుడు,కుమారుడు తదితరులు వందల మందితో కలిసి దాడికి పాల్పడ్డారు, ఈ ఘటనతో దళిత కుటుంబాలు



భయాందోళనలకు గురయ్యాయని పేర్కొన్నారు.దళితులపై దాడులకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని పరామర్శించేందుకు వైఎస్ జగన్ రావడం ద్వారా దళితుల పట్ల ఆయనకు ఉన్న ప్రేమ ఏమిటో స్పష్టమవుతోందని బొగ్గుల నరసన్న విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ,కర్నూలుకు వచ్చే ముందే దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.దళితుల ఆత్మగౌరవం,రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం వైసీపీకి చెందిన దళిత సంఘాలు కూడా ఈ అంశంపై స్పందించి, వైఎస్ జగన్ కర్నూలు పర్యటనను వ్యతిరేకించాలని బొగ్గుల నరసన్న కోరారు.

### శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకల్లో పాల్గొన్న

# కాటసాని జయమ్మ

**బనగానపల్లె ఆగస్టు 12 పల్లె సాక్షి :** బనగానపల్లె మండలంలో నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదినం సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు ఈకార్యక్రమంలో శేఖర్ గౌడ్,వడ్డే వెంకట రమణ, గణేశ్ యాదవ్,మురళీ,సురేంద్ర,లోకేష్ రెడ్డి, హుస్సేన్ పీరా తదితరులు తదితరులు పాల్గొన్నారు



### సంజమ్మపరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే కాటసాని

**వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి**

**బనగానపల్లె ఆగస్టు 12 పల్లె సాక్షి :** బనగానపల్లెనియోజకవర్గం.కోవెలకుంట్ల మండలం లింగాల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు ఎరువ వెంగళరెడ్డి భార్య మాజీ సర్పంచ్ ఎరువ సంజమ్మ ఇటీవలే మోకాలి ఆపరేషన్ చేసుకొని డిశ్చార్జ్ కావడంతో స్వగృహానికి వెళ్లి పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు ఙ.ఎ శేషిరెడ్డి, ఎరువ శేషిరెడ్డి, కలుగొట్ల భూపాల్ రెడ్డి, రేవనూరు హరినాథ్ రెడ్డి,చిన్నకొప్పెర్ల మోహన్ రెడ్డి,పెద్ద కొప్పెర్ల హుస్సేన్ రెడ్డి,కలుగొట్ల రాజారెడ్డి ,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,బండి బ్రహ్మానంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



### కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమం ప్రజల్లోకి

# విస్తృతంగా తీసుకెళ్లండి: గంధమనేని

**శ్రీరంగరాజపురం, ఆగస్ట్ 12(పల్లె సాక్షి):** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని డీకే మర్రిపల్లి గ్రామంలో యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని ప్రతి కార్యకర్త, నాయకులు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అనంతరం రెండేళ్ల కూటమి ప్రభుత్వ పరిపాలనపై డోర్ టు డోర్ కార్యక్రమం పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సహకార సంఘ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ నాయుడు, సిద్దయ్య శెట్టి, తదితరులు పాల్గొన్నారు.



### వెదురుకుప్పం మండల టిడిపి పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో

# పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

**వెదురుకుప్పం ఆగస్టు 12 (పల్లె సాక్షి ప్రతినిధి):** జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ లివి. ఎమ్. థామస్లి గారి సూచనలతో అధ్యక్షుడు లిగురుసాల కిషన్ చంద్లి ఆధ్వర్యంలో ఈ రోజు ఆగస్ట్ 12వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు వెదురుకుప్పం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మరకాలకుప్పం సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటరమణారెడ్డి, యూనిట్ ఇన్చార్జిలు రాజశేఖర్ వర్మ, తిరుమల్ రెడ్డి, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి రజనీకాంత్, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు రేణుకమ్మ, బూత్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు కూడా ఆనంద రెడ్డి, నాగిరెడ్డి, రాంకుమారి, బూత్, కన్వీనర్లు, మండలం మరియు గ్రామ కమిటీ నాయకులు, పాల్గొన్నారు.



# మదనపల్లెలో ముందస్తుగా మువ్వన్నెల జెండా రెపరెపలు

### ఎమ్మెల్యే షాజహాన్ భాషా ఆధ్వర్యంలో కిలోమీటర్ జాతీయ జెండాతో ఘనంగా ర్యాలీ

**మదనపల్లె జిల్లా కేంద్రం, ఆగష్టు12: (నేటిఆయుధం జిల్లా ప్రతినిధి)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందస్తుగా మదనపల్లె పట్టణంలో దేశభక్తి ఉట్టిపడేలా భారీ ర్యాలీ నిర్వహించారు. మదనపల్లె ఎమ్మెల్యే ఎం. షాజహాన్ భాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో సుమారు కిలోమీటర్ పొడవైన జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మిషన్ కాంపౌండ్ నుంచి బెంగళూరు బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయ భారతి పాఠశాలల కరస్పాండెంట్ సేతు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, హిజ్రా సంఘాల సభ్యులు, రేషన్ షాప్ డీలర్లు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కళాకారులు, స్వర్ణకారులు, వివిధ కుల సంఘాల సభ్యులు, మాజీ సైనికులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘాలు, పెన్షనర్స్ అసోసియేషన్, హమాలీ వర్కర్స్ యూనియన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, లారీ, ఆటో, కార్ యూనియన్ల సభ్యులు, వెల్డింగ్ వర్కర్స్, టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని జాతీయ ఐక్యతను చాటారు. ర్యాలీ సందర్భంగా దేశభక్తి నినాదాలతో పట్టణ వీధులు మార్మోగాయి. మువ్వన్నెల జెండాను చేతబూని వివిధ వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి రావడం మదనపల్లె సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాషా మాట్లాడుతూ.. మదనపల్లె ప్రజల ఐక్యతను దేశానికి చాటి చెప్పేలా స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు ర్యాలీ ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు, వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సోదరభావం, జాతీయ సమగ్రతను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ర్యాలీని విజయవంతం చేసేందుకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చినందుకు ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.







APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# బసలదొడ్డిలో మండల సర్వసభ్య సమావేశం

## గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుందాం

## ప్రతి గ్రామ ముఖ్య నాయకుడు సహకరించాలి...టీడీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున

**పెద్దకడబూరు ఆగస్టు 12(పల్లె సాక్షి )** పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు గవి గట్టు







మల్లికార్జున స్వగృహంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది.ముఖ్యంగా సీసీ రోడ్లు,తాగునీటి సమస్యలు,వివిధ గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధి వంటి ప్రజా సమస్యలపై చర్చించి,వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయడం జరిగింది.అలాగే ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై చర్చించడం జరిగింది. మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి,ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడానికి సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మెట్రూ రామాంజనేయులు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కంపాడు మునేప్ప,తాలూకా ఆర్టిఎస్ అధ్యక్షులు దశరాముడు,చిన్న తుంబలం సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప,యూనిట్ ఇన్చార్జి తలారి అంజి,మేకడోనా టీడీపీ లీడర్ రాఘవరెడ్డి,జాలవాడి గ్రామ అధ్యక్షులు వెంకన్న,మండల సీనియర్ నాయకులు కల్లుకుంట సంజీవయ్య, గంగులపాడు బూత్ ఇన్చార్జి భాష,మురవని బూత్ ఇంచార్జి చెన్నకేశవులు,తదితరులు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పెద్దకదూరు మండల అభివృద్ధికి అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో దిశానిర్దేశం చేయడం జరిగింది.

# స్వీపర్ పై నైట్ వాచ్ మెన్లు దాడి..!

**బెల్లంకొండ ఆగస్టు 12,పల్లె సాక్షి,** కేజీబీవీ పాఠశాలలో స్వీపర్ గా పనిచేస్తున్న బషీరున్ పై నైట్ వాచ్ మెన్ లుగా పనిచేస్తున్న తల్లి,కుమార్తె దాడి చేసిన ఘటన మండలంలో



బుధవారం చోటుచేసుకుంది.ఈ ఘటనలో గాయపడిన బషీరున్ సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుంది.బషీరున్ తెలిపిన వివరాల ప్రకారం..రోజువారి విధుల్లో భాగంగా పాఠశాల బాత్రూంలు,పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసింది. అనంతరం బాత్రూంలను ప్రసన్నబాయి ఆమె కుమార్తె దుర్గాబాయి అపరిశుభ్రం చేశారని తెలిపింది.ఈ విషయాన్ని పాఠశాల ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేసినట్టు పేర్కొంది.దీంతో ఆగ్రహించిన తల్లి,కూతుళ్లు"నిన్న కాక మొన్న వచ్చిన నువ్వు...ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్న మాపై ఫిర్యాదు చేస్తావా..అంటూ తనపై దాడి చేశారని బషీరున్ ఆరోపించింది. ఘటనపై అధికారులు విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని ఆమె కోరింది. ఈ ఘటనపై వివరణ కొరకు.. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ను చరవాణి ద్వారా తెలుసుకొనే ప్రయత్నం చేయగా అందుబాటులో లేకపోవడం కోసమెరుపు..

# చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో నిర్వహణ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి ఇందిరమ్మ

**బనగానపల్లె ఆగస్టు 12 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో కాశీ విశాలాక్షి ప్రతిరూపమైన చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం





భక్తిశ్రద్ధలతో నిర్వహించారుచౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అమ్మ వారి జయంతినిపురస్కరించుకొని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ అమ్మవారిని దర్శించుకొని చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది భక్తులకు అన్నదాన వితరణ చేసిన ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ నాగార్జున రెడ్డి, పివి కుమార్ రెడ్డి బనగానపల్లె రూరల్ సీఐమంజునాథరెడ్డి, బోయ వెంగన్న తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలను..

# ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**ఉయ్యాలవాడ, ఆగస్టు 12:( టుడే పల్లె సాక్షి) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆళ్లగడ్డ





నియోజకవర్గ పరిశీలకులు దేవర్ల మురళి సూచించారు. బుధవారం మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి బూత్ కమిటీల సమావేశం, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను రెండు సంవత్సరాల్లోపే సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. టిడిపి భవిష్యత్తు నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ పేరుతో 16 వేల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత దక్కిందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్ని విధాల అభివృద్ధి చేస్తోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని వారి దుష్ప్రచాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు బోరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

**ఉయ్యాలవాడ, ఆగస్టు 12:( టుడే పల్లె సాక్షి)** మండలంలోని సుద్దమల్ల, పెద్దయమ్మనూరు, ఆర్.జంబులదిన్నె గ్రామాల్లో చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.





ఆషాడ మాసం అమావాస్య రోజున అమ్మవారి జయం తిని పురస్కరించు కొని ఆయా ఆలయాల్లో అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి పట్టు వస్త్రా లతో అలంకరించారు. మహిళలు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని కుంకుమార్చన, సామూహిక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జోరుగా ఇంటింటిని సందర్శన..

**ఎమ్మిగనూరు ఆగస్టు 12 పల్లెసాక్షి** రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం గౌరవ శాసన సభ్యులు డాక్టర్ బి వి జయ



నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐదో వార్డ్ 130.132.వ బూత్ నందు ఇంటింటికి వెళ్లి వాళ్లకు వచ్చిన సంక్షేమం చేసిన అభివృద్ధిని వివరించి మై టిడిపి యాప్లో పొందుపరచడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో 5.వార్డు మాజీ కౌన్సిలర్ అమానుల్లా గారు.5. వ వార్డు టీడీపీ అధ్యక్షులు వై ఈరన్న.గారు 5. వ వార్డ్ .ప్రధాన కార్యదర్శి కే నాగూర్ భాష 5.6.యూనిట్ ఇంచార్జ్ ఏ శ్రీనివాసులు గారు.5.వ వార్డు.టీడీపీ నాయకులు. సాదిక్ ఉస్మాన్ భాష శంకర్ నాగరాజు ఉమర్ మాలిక్ ముని మధు పాల్గొన్నారు..

## హెచ్ఐవి సుఖ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు

# అవగాహన కలిగి ఉండాలి

### హెచ్.మురువని గ్రామంలో పీహెచ్ సెంటర్ నందు "ప్రపంచ యువత దినోత్సవం" అవగాహన కార్యక్రమం

**పెద్దకడబూరు ఆగస్టు 12(పల్లెసాక్షి):** పెద్దకడబూరు మండలం పరిధిలోని ఏపీ సాక్స్ వారి ఆదేశాల మేరకు విజయ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో "ప్రపంచ యువత



దినోత్సవం" సందర్భంగా హెచ్.ము రవని గ్రామం నందున పి.హెచ్.సి సబ్ సెంటర్ నందు డాక్టర్ సుస్మిత,మరియు డాక్టర్ ఫిరోజ్ షా అధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధులు,మరియు టిబి అవగాహన కరపత్రాలను రిలీజ్ చెయ్యటం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల మరియు సుఖ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వాటి బారిన పడకుండా అవగాహన కలిగి ఉండాలని చెప్పటం జరిగింది.అదేవిధంగా డాక్టర్ ఫిర్దోసి మాట్లాడుతూ ప్రెగ్నెంట్ మహిళలు తప్పకుండా ఈ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని మరియు వారి బర్తలకు కూడ రక్త పరీక్షలు చేయించాలని చెప్పటం జరిగింది. చివరిగా ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈ ఓ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి వ్యాధులు పట్ల సరైన అవగాహన కలిగి ఉండి యువతకు కూడా చెప్పాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రతీ ఒక్కరికీ హెచ్.ఐ.వి రక్త పరీక్షలు చెయ్యటం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్స్,ఎంపీ హెచ్ ఈ ఓ,ఏఎన్ఎం,ఆశ వర్కర్స్,104 సిబ్బంది, మొబైల్ ఐసీటీసి సిబ్బంది మరియు విజయ మహిళా మండలి సిబ్బంది గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారు నేటి నుంచి రెండు నెలల లోపల

# దరఖాస్తులు చేసుకోండి

### మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**బనగానపల్లె ఆగస్టు 12 పల్లె సాక్షి :** బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





మాట్లాడుతూ ఇల్లు లేని లబ్ధిదారులు నేటి నుంచి రెండు నెలల లోపల దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వారి అందరికీ పట్టాలు అందజేస్తామన్నారు.గత ఎన్నికల్లో బనగానపల్లెలో ఇంటి స్థలాలు ఇస్తామని మాట ఇచ్చాను నా చిరకాలవంచ నెరవేరుస్తున్నాను.గత ప్రభుత్వంలో మూడు వేల మంది అర్జీలు ఇచ్చారు కొన్ని కోర్టు కేసులో ఉన్నాయి 1800 మంది ఇతర మండలాలకు చెందిన వారి పేర్లు ఉన్నాయి వాటిని అనర్హులుగా ప్రకటించాము గైడెన్స్ ప్రకారంగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు ఇస్తాం బనగానపల్లె పట్టణంలో ఎవరికైనా ఇంటి స్థలాలు ఇస్తామని డబ్బులు అడిగితే ఇవ్వకండి బనగానపల్లె పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇస్తాం అక్టోబర్12 లోపల ఎంతమంది అర్హులు ఉంటే అందరికీ ఇంటి స్థలాలు ఇస్తాం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాకు తెలిపారు.

# దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### ఎంపీడీవో పి.సునీత

**బెల్లంకొండ ఆగస్టు 12,పల్లె సాక్షి,** యువత, ప్రజలు,విద్యార్థిని,విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో పి.సునీత అన్నారు..జిల్లా పరిపాలన అధికారి ఆదేశాల



మేరకు మండల కేంద్రంలో హర్ ఘర్ పే తిరంగా కార్యక్రమంలో భాగంగా (ప్రతి ఇంటిపై జాతీయ జెండా) ను ఎగురవేయాలనే ఉద్దేశంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రధాన రహదారి సీసీ కెమెరా సెంటర్ వరకు నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో మానవహారం నిర్వహించి విద్యార్థులకు ప్రజలకు చైతన్యవంతులుగా చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గిరిరెడ్డి,జి ఎస్.డబ్ల్యూ.ఎస్,అధికారి ఆర్. నరసింహ నాయక్,ఏపీఓ,జి. మేరీ గ్రేస్,హౌసింగ్ ఏఈ, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కర్నూల్ లో మాజీ సీఎం జగన్ పర్యటనను..

# విజయవంతం చేయండి

### ఆదోని నియోజకవర్గం పరిశీలకులు ఆర్ పురుషోత్తం రెడ్డి ...మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి



**పెద్దకడబూరు ఆగస్టు 12 (పల్లెసాక్షి)** పెద్దకడబూరు మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల వైసిపి కుటుంబ సభ్యులంతా



ఏకమై నేడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను మంత్రాలయం నియోజకవర్గం శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రతిప్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని ఆదోని నియోజకవర్గం పరిశీలకులు ఆర్. పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మో హన్ రెడ్డి వైసిపి ముఖ్య నాయకులకు కార్యకర్తలకు బుధవా రం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆర్.పురుషోత్తం రెడ్డి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,మండలంలో ఉన్న వివిధ గ్రామాల నాయకులకు తెలియజేస్తూ మన వైసిపి ముఖ్య నాయకుడు అయినటువంటి జగన్మోహన్ రెడ్డి కర్నూలుకు ఆలూరు ఎమ్మెల్యే అయినటువంటి విరుపాక్షి పంచలింగాల సబ్ జైల్లో ఉన్నారని విషయాన్ని తెలుసుకొని వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షిని ముఖాముఖిగా జైల్లో పరామర్శించడం జరుగుతుం దని వారు తెలియజేశారు.కాబట్టి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో కర్నూలు జిల్లా జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని వారు కోరారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com